A1TV NEWS

APTEL 2023/16425

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 100 శనివారం అక్టోబర్ 21 - 2023 పేజీలు 4. వేల :4 /

# బెజవాడ దుర్గమ్మకు పట్టువస్త్రాల సమర్పించిన సీఎం జగన్.

ఆంధ్ర ప్రగతి విజయవాడ అక్టోబర్ 20:
బెజవాడ కనకదుర్గ అమ్మవారికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను, పసుపు, కుంకుమలను సమర్పించారు. అనంతరం అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏపీ సీఎం వైఎస్ జగన్ ఇవాళ సాయంత్రం ఇంద్రకీలాద్రి కనకదుర్గ ఆలయానికి చేరుకున్నారు. సీఎం జగన్ కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఆలయ చిన్న రాజగోపురం వద్ద సీఎం జగన్ కు పరివేష్టం చుట్టారు అర్చకులు. క నకదుర్గ అమ్మవారికి సీఎం జగన్ రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం సీఎం జగన్ అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏపీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత వరుసగా ఐదో ఏడాది సీఎం జగన్ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం సీఎం జగన్ కు తీర్థప్రసాదాలు అందించారు అర్చకులు. సీఎం ను వేద పండితులు ఆశీర్వదించారు.కాగా, శుక్రవారం అమ్మవారి జన్మనక్షత్రం మూలా నక్షత్రం కావడంతో సరస్వతీ దేవి రూపంలో అమ్మవారు భక్తులకు అనుగ్రహించారు. అమ్మవారి జన్మనక్షత్రమైన మూలా నక్షత్రం నాడు దుర్గమ్మను దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలి వస్తున్నారు. రద్దీకి అనుగుణంగా యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. శుక్రవారం తెల్లవారుజామున 2 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు అమ్మవారి దర్శనానికి భక్తులను అనుమతించనున్నారు.



# ఏషియన్ గేమ్స్ విజేతలను ప్రశంసించిన సీఎం జగన్.

## -విజేతలకు ప్రపంచ స్థాయి సౌకర్యాలు కల్పిస్తామని హామీ.

ఆంధ్ర ప్రగతి తాడేపల్లి అక్టోబర్ 20:
అంతర్జాతీయ వేదికలపై తెలుగువారి ఖ్యాతిని నిలబెడుతున్న ఏపీ క్రీడాకారులను సీఎం జగన్ అభినందించారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడలలో పతకాలు సాధించిన క్రీడాకారులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, క్రీడలకు మరింతగా ప్రాధాన్యతనిస్తున్నామని సీఎం జగన్ పేర్కొన్నారు. ఏషియన్ గేమ్స్‌లో పతకాలు గెలుపొందిన ఏపీ క్రీడాకారులు కోనేరు హంపి, బి.అనూష, యర్రాజీ జ్యోతి సీఎం జగన్‌ను నేడు తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో కలిశారు.
ఇటీవల చైనాలోని హాంగ్జౌ నగరంలో జరిగిన 19వ ఆసియా క్రీడల్లో పతకాలు సాధించిన క్రీడాకారులు కోనేరు హంపి, బి.అనూష,



యర్రాజీ జ్యోతి, తాము సాధించిన పతకాలను సీఎంకు చూపించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ పాలసీ ప్రకారం క్రీడాకారులకు ఇచ్చే నగదు పురస్కారాన్ని ఏపీ ప్రభుత్వం విడదలు చేసింది.

మిగతాది 2లో...



# టీటీడీ విషయంలో వెనక్కి తగ్గిన ఏపీ సర్కార్.

ఆంధ్ర ప్రగతి తిరుపతి అక్టోబర్ 20:
తిరుపతి అభివృద్ధికి టీటీడీ నిధుల విషయంలో ఏపీ సర్కార్ వెనక్కి తగ్గింది. టీటీడీ ధర్మకర్తల మండలి చేసిన ప్రతిపాదనను ఏపీ ప్రభుత్వం తిరస్కరించింది.తిరుపతి అభివృద్ధికి 1 శాతం నిధులను టీటీడీ నిధుల నుంచి వెచ్చించాలని ఇటీవలే తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి నిర్ణయం తీసుకుంది. అయితే టీటీడీ ప్రతిపాదనను తిరస్కరిస్తున్నట్లు ఏపీ ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు శుక్రవారం దేవాదాయ శాఖ స్పెషల్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేశారు.ఇటీవల జరిగిన టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశంలో తిరుపతి నగర అభివృద్ధి కోసం వార్షిక బడ్జెట్‌లో ఒకశాతం కేటాయించి ఓ ప్రత్యేక నిధి ఏర్పాటుకు ప్రతిపాదించారు. అయితే దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ధార్మిక సంస్థలే కాకుండా%ొా% పలు రాజకీయపక్షాల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. ఫలితంగా పునరాలోచనలో పడిన ప్రభుత్వం%ొా%. ఈ ప్రతిపాదనను వెనక్కు తీసుకోవాల్సిందిగా టీటీడీ ఈవోకు ఆదేశించినట్లు తెలిసింది. ఈ నేపత్యంలోనే%ొా%. టీటీడీ ప్రతిపాదనలను తిరిస్కరిస్తూ ఆదేశాలను ఇచ్చింది.ఇక టీటీడీ నిధులను ఖర్చు చేయాలనే వాదనను కూడా పలువురు సమర్థించారు. ఓనాడు పెద్దగా జనాభాలేని తిరుపతి%ొా% ఇవాళ మహానగరంగా మారిందని చెప్పుకొచ్చారు. నిత్యం భక్తుల రాకతో తిరుమల తిరుపతి రద్దీగా మారిందని%ొా% ఈ క్రమంలో భక్తులు ఇబ్బందిపడకుండా%ొా% టీటీడీ నిధులను ఖర్చు చేస్తే తప్పేంటని ప్రశ్నించారు. మొత్తంగా చూస్తే%ొా% ఓవైపు విమర్శలు, మరోవైపు సమర్థనలు వినిపించిన క్రమంలో ప్రభుత్వం కూడా వెనక్కి తగ్గేందుకే మొగ్గు చూపింది.

# ‘ఏపీ హేట్స్ జగన్’.. పుస్తకాన్ని విడుదల చేసిన తెదేపా.

ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 20:
నవరత్నాల పేరుతో నవమోసాలు చేస్తున్న జగన్‌రెడ్డికి ప్రజాకోర్టులో శిక్ష తప్పదని తెదేపా హెచ్చరించింది. మంగళగిరిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో ‘ఏపీ హేట్స్ జగన్’ పుస్తకాన్ని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, ఇతర నేతలు విడుదల చేశారు.ఈ సందర్భంగా నేతలు మీడియాతో మాట్లాడారు. 52 నెలల వైకాపా పాలనలో ఒక్కో కుటుంబంపై జగన్ లక్షలాది రూపాయల భారం మోపారని ఆరోపించారు. విద్యుత్ ఛార్జీల భారమే రూ.64 వేల కోట్లని మండిపడ్డారు. నాసిరకం మద్యంతో 35 లక్షల మందిని రోగాల బారిన పడేలా చేశారని30 వేల మంది ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. మద్యం ద్వారా వచ్చిన ఆదాయంలో తాడేపల్లి ప్యాలెస్ లక్ష కోట్ల కమీషన్ కొట్టేసిందని దుయ్యబట్టారు. తన దోపిడీని ఎదుటివారికి అంటగట్టిచెప్పిన అబద్ధమే వందసార్లు చెప్పడం జగన్ రెడ్డి నైజమని నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మేనిఫెస్టోలోని హామీలన్నీ నెరవేర్చానని చెప్పుకోవడానికి సిగ్గుండాలన్నారు.




జగన్ నెరవేర్చని హామీల లిస్టు చాన్తాడంత ఉందని ఎప్పుడెప్పుడు వదిలించుకుందామా అని ఉద్యోగులు, నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారని తెలిపారు.

# ప్రజలకు భరోసా ఇచ్చేందుకు సిద్ధమవుతున్న టిడిపి..!

ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 20:
టిడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్ట్ తలందరిది ఒకే ఎజెండా అదే అధినేత చంద్రబాబును బయటకు తీసుకురావడం. కానీ తాజా పరిస్థితులు చూస్తుంటే బెయిల్ ఇప్పుడే వచ్చేలా కనిపించడంలేదు.దాంతో పార్టీ కార్యక్రమాలు ఆపడం సరైనది కాదని భావిస్తున్న టీడీపీ అగ్రనేతలు త్వరలోనే ప్రజల్లోకి వెళ్ళేందుకు మార్గాలను వెతుక్కుంతున్నారు. గతంలో భవిష్యత్ గ్యారెంటీ పేరుతో చంద్రబాబు పర్యటించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అదే కార్యక్రమాన్ని నారా లోకేశ్ చేపట్టనున్నట్లు తెలుస్తోంది. అలాగే నిజం గెలవాలి పేరుతో నారా భువనేశ్వరి కూడా ప్రజల్లోకి వెళ్లనున్నారట. చంద్రబాబు అరెస్ట్ జీర్ణించుకోలేక చనిపోయిన కుటుంబాలను పరమర్శిస్తూ.రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో పర్యటించనున్నారట. వారానికి కనీసం రెండు లేదా మూడు చోట్ల ఆమె పర్యటనలు ఉండేలా టీడీపీ శ్రేణులు ప్లాన్ చేస్తున్నారు. ఇక లోకేష్ యువ గళం పేరుతో చేపట్టిన పాదయాత్రను బస్సు యాత్రగా మార్చి నారా బ్రహ్మణి చే యాత్ర చేయించేలా ప్లాన్ చేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇలా టీడీపీ శ్రేణులతో పాటు నారా కుటుంబంలోని ప్రతి ఒక్కరూ ప్రజల్లో ఉండేలా భవిష్యత్ కార్యక్రమాలను రూపొందిస్తున్నారట. ఈ కార్యక్రమాలన్నీటి యొక్క ముఖ్య ఎజెండా చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశారనే అంశాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్ళడం.అలాగే సిఎం జగన్ చేస్తున్న అక్రమ పాలన గురించి ప్రజలకు వివరించడం. మరి టీడీపీ చేపడుతున్న ఈ కార్యక్రమాలు ప్రజల్లో ఎంతమేర ప్రభావం చూపుతాయో అనేది ఆసక్తికరం. చంద్రబాబు అరెస్ట్ టీడీపీకి సానుభూతిగా మారుతుందని, తెలుగు తమ్ముళ్ళు బలంగా భావిస్తున్నారు. అందుకే అరెస్ట్ అంశాన్నే ప్రధాన అస్త్రంగా వాడుకునేందుకు టీడీపీ సిద్దమౌతోంది. మరి ప్రజలు టీడీపీపై ఎలాంటి అభిప్రాయాన్ని కలిగి ఉన్నారో తెలియాలంటే వచ్చే ఎన్నికల వరకు ఎదురు చూడాల్సిందే.

# కాంట్రాక్టు ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్.

ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 20:
ఏపీలోని కాంట్రాక్ట్ ఉద్యోగులకు జగన్ సర్కార్ శుభవార్త చెప్పింది. దసరా కానుకగా కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్దీకరణ చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.అయితే, అసెంబ్లీ బిల్లుకు గెజిట్ ను గవర్నర్ అబ్దుల్ నజీర్ జారీ చేశారు. ఇక, ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేశన్ ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుడుతూ.. తీసుకున్న నిర్ణయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# కొడాలి నాని ప్రయాణిస్తున్న కారుకు ప్రమాదం

గుడివాడ వైసీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కొడాలి నాని వాహనం ప్రమాదానికి గురయింది. ఈ ఉదయం విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారిని తన కుటుంబంతో కలిసి కొడాలి నాని దర్శించుకున్నారు. గుడి నుంచి తిరిగి వెళ్లేటప్పుడు వినాయకుడి గుడి దగ్గర ఉన్న సిమెంట్ బ్యారికేడ్ ను ఆయన ప్రయాణిస్తున్న కారు ఢీకొంది. ఈ కారులోనే ఆయన కుటుంబ సభ్యులు కూడా ఉన్నారు. అయితే ప్రమాదం చిన్నది కావడంతో ఎవరికీ ఏమీ కాలేదు. డ్రైవర్ అప్రమత్తతతో పెద్ద ప్రమాదం తప్పిందని అంటున్నారు. ప్రమాదంలో కారు స్వల్పంగా డ్యామేజ్ అయింది. మరోవైపు ప్రమాదం నేపథ్యంలో వైసీపీ నేతలు నానికి ఫోన్ చేసి ప్రమాదం వివరాలను తెలుసుకుంటున్నారు



ఆంధ్ర ప్రగతి
తెలుగు దినపత్రిక



# కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వం ఆదుకోవాలి.





ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 20:
నంద్యాల ప్రభుత్వ వైద్యశాల నందు కాంట్రాక్ట్ విధులు నిర్వహిస్తున్న రాజు ఆకస్మికంగా మరణించడం జరిగింది తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని ఆంధ్ర ప్రదేశ్ వైద్య విధాన పరిషత్ కర్నూలు జిల్లా ఉమ్మడి అధ్యక్షులు గిరి శివశంకర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో కాంట్రాక్టు ఉద్యోగా పనిచేస్తున్న రాజు మనిషి రాజు మర్రిచే విషయాన్ని తెలుసుకున్న గిరి శివశంకర్ రెడ్డి వారి అసోసియేషన్ సభ్యులతోపాటు రాజు కుటుంబం దగ్గరికి వెళ్లి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం వారి కుటుంబాన్ని ఓదార్చారు. అనంతరం రాజు అంతక్రియలకు నంద్యాల ప్రభుత్వ వైద్యశాల నుంచి నుంచి 15000/ రూపాయలు గవర్నమెంట్ ఆర్డర్ ప్రకారం ఉద్యోగస్తుల సంఘం నాయకులు తమ రాజు కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం నాయకుడు రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా ఉండి చనిపోతే వారి అంత్యక్రియ ఖర్చులకు ఈ విధంగా ఇవ్వడం జరుగుతుందిఅన్నారు. ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు మరియు ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ ఉమ్మడి కర్నూల్ జిల్లా అధ్యక్షుడు గిరి శివ శంకర్ రెడ్డి తన తరుపున కూడారూ. 8000/- ఆర్థిక సహాయం చేయడం జరిగింది. కానీ తోడేటి రాజు ఇన్ని సంవత్సరాలు కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగి గా పనిచేసి, ఈరోజు ఆకస్మికంగా మరణించడంతో వారి యొక్క కుటుంబం రోడ్డున పడే పరిస్థితి పరిస్థితి ఏర్పడింది. అదేవిధంగా ఆ కుటుంబానికి జీవనోపాధి లేకుండా పోయింది. తోడేటి రాజు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ మరణించినందు వల్ల అవుట్సోర్సింగ్ కాంటాక్ట్ ఉద్యోగులందరికీ వారి కుటుంబంలో ఒకరికి జీవనోపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో ఔట్సోర్సింగ్ మరియు కాంట్రాక్టు ఉద్యోగస్తులందరూ గిరి శివ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో నాలుగు రోజులు రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది. ఇప్పటికైనా ప్రభుత్వము ఔట్సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ ఉద్యోగుల పట్ల చొరవ చూపించి వాడి కుటుంబంలో ఒకరికి జీవనోపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రభుత్వానికి ఎక్కడ కూడా అధిక భారమనేది పడదనిఅదేవిదంగా చనిపోయిన ఉద్యోగి స్థానములో ఇంకొకరిని నియమించాల్సి వస్తుంది కానీ, అదే ఉద్యోగాన్ని వీరి ఫ్యామిలీలో ఒకరికి ఇవ్వడం వలన వీరి కుటుంబం రోడ్డున పడకుండా వారి జీవనోపాధికి తోడ్పడుతుంది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి దయవుంచి రాష్ట్రంలో ఎవరు ఔట్సోర్సింగ్ మరియు కాంట్రాక్టర్ ఉద్యోగం చేస్తూ చనిపోయిన వారి కుటుంబాల్లో ఒకరికి మళ్ళీ విధుల్లో చేర్చుకోవడం వలన వారి కుటుంబం రోడ్డున పడకుండా ఉంటుందని వారికి చేయూతనివ్వాలని కోరారు

# ఏషియన్ గేమ్స్ విజేతలను ప్రశంసించిన సీఎం జగన్.

ఏషియన్ గేమ్స్‌లో ఏపీ క్రీడాకారులు మొత్తం 11 పతకాలు (5 గోల్డ్, 6 సిల్వర్) సాధించారు. వారి పతకాల ప్రకారం ఏపీ ప్రభుత్వం విడదుల చేసని నగదు వివరాలు:

1. వెన్నం జ్యోతి సురేఖ, ఎన్టీఆర్ జిల్లా, ఆర్చరీ, ఏషియన్ గేమ్స్‌లో 3 గోల్డ్ మెడల్స్ విజేత, ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన నగదు బహుమతి రూ. 90 లక్షలు.
2. ఆర్. సాత్విక్ సాయిరాజ్, రాజమహేంద్రవరం, బాడ్మింటన్, ఏషియన్ గేమ్స్‌లో సిల్వర్, గోల్డ్ మెడల్ విజేత, ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన నగదు బహుమతి రూ. 50 లక్షలు.
3. బి.అనూష, అనంతపూర్, క్రికెట్, ఏషియన్ గేమ్స్‌లో గోల్డ్ మెడల్ విజేత, ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన నగదు బహుమతి రూ. 30 లక్షలు.
4. మైనేని సాకేత్ సాయి, విశాఖపట్నం, టెన్నిస్, ఏషియన్ గేమ్స్ సిల్వర్ మెడల్ విజేత, ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన నగదు బహుమతి రూ. 20 లక్షలు.
5. యర్రాజీ జ్యోతి, విశాఖపట్నం, అథ్లెటిక్స్, ఏషియన్ గేమ్స్‌లో సిల్వర్ మెడల్ విజేత, ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన నగదు బహుమతి రూ. 20 లక్షలు.
6. బొమ్మదేవర ధీరజ్, ఆర్చరీ, ఏషియన్ గేమ్స్‌లో సిల్వర్ మెడల్ విజేత, ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన నగదు బహుమతి రూ. 20 లక్షలు.
7. కోనేరు హంపి, ఎన్టీఆర్ జిల్లా, చెస్, ఏషియన్ గేమ్స్‌లో సిల్వర్ మెడల్ విజేత, ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన నగదు బహుమతి రూ. 20 లక్షలు.
8. కిడాంబి శ్రీకాంత్, గుంటూరు, బాడ్మింటన్, ఏషియన్ గేమ్స్‌లో సిల్వర్ మెడల్ విజేత, ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన నగదు బహుమతి రూ. 20 లక్షలు.

ఈ నగదు పురస్కారంతో పాటు గతంలో పతకాలు సాధించినందుకు ఇచ్చే ప్రోత్సాహక బకాయిలు మొత్తం కలిపి రూ. 4. 29 కోట్లను ఏపీ ప్రభుత్వం విడుదల చేసింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసులు, క్రీడాశాఖ మంత్రి ఆర్‌కే రోజా, శాప్ ఎండీ హెచ్.ఎం.ధ్యానచంద్ర, శాప్ అధికారి రామకృష్ణ

# నంద్యాల ప్రజలకు సేవలందించడం తమ కర్తవ్యంగా ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు.

## -ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి





ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 20:
నంద్యాల పట్టణం 23వ వార్డు పరిదిలో ఎమ్మెల్యే శిల్పా ఉచిత మినరల్ ప్లాంట్ను ప్రారంభించారు. నంద్యాల ప్రజలకు తమవంతు సేవలను అందించడమే కర్తవ్యంగా భావించి శిల్పాసేవాసమితి ఆధ్వర్యంలో 23వ వార్డు పరిదిలో 35 వ శిల్పా ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని నంద్యాల ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, స్థానిక వార్డు కౌన్సిలర్ రాజ్యలక్ష్మి, వార్డు ఇంచార్జి పార్థుడు, వైసీపీ నాయకులు సోమశేఖర్రెడ్డి, సాయిరాంరెడ్డి, స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్పర్సన్, కౌన్సిలర్ మాట్లాడుతూ...నంద్యాల నియోజకవర్గంలో శిల్పా సేవాసమితి ఆద్వర్యంలో ఉచితంగా శిల్పా మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి ప్రజలకు సురక్షితమైన నీటిని జరుగుతుందన్నారు. నంద్యాల ప్రజలకు తమవంతు సేవలందించడం కర్తవ్యంగా భావిస్తున్నామని, శిల్పా సేవాసమితి ద్వారా అనేక సేవాకార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. కుల, మతాలకు, రాజకీయాలకు అతీతంగా నిరంతరాయంగా నిర్విరామంగా సేవలను అందిస్తున్నామన్నారు. స్థానిక ప్రజల అభ్యర్థన మేరకు నూనెపల్లె ప్రాంతంలోని ప్రజలకు అందుబాటులో ఉచిత మినరల్ ప్లాంట్ ఏర్పాటు చేశామన్నారు. వార్డు ప్రజల తరుపున ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డికి కౌన్సిలర్, వార్డు ఇంచార్జి, మున్సిపల్ చైర్పర్సన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగుతున్న గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 20:
నంద్యాల మండలంలోని చాబోలు గ్రామంలో శుక్రవారం సాయంత్రం 161 వ రోజు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు అనంతరం గ్రామంలో ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు చిన్నచిన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని వెంటనే పరిష్కరించాలని అక్కడే ఉన్న అధికారులను ఆదేశించారు. వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి సంక్షేమ పథకం ప్రజల ఇంటి వద్దకే రావడం ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అలాగే పింఛన్లు కూడా ఒకటవ తేదీ ఉదయాన్నే ఇంటి వద్దకే వచ్చి ఇవ్వడం ఎంతో సంతోషకరంగా ఉందని ఎమ్మెల్యేకి ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వరరెడ్డి, ఎంపీడీవో సుగుణ శ్రీ , నంద్యాల మండలం సచివాలయ కన్వీనర్ బసవేశ్వర రెడ్డి,సర్పంచ్ మౌనిక, ఎంపీటీసీ చెన్నయ్య, ఉపసర్పంచ్ హుస్సేన్ భాషా,నగనందరెడ్డి,రాజగోపాల్ రెడ్డి,మదర్ సా,తిమోతి, బాల ఉసేని, అహ్మద్ హుస్సేన్, విశాల్ రెడ్డి మధు గోపాల్ రెడ్డి వేణుగోపాల్ రెడ్డి, మహేష్, శివ నారాయణ ,మరియు వైసిపి కార్యకర్తలు సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలతో మా కుటుంబాలను ఆదుకున్న జగనన్న... గ్రామ ప్రజలు

ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ అక్టోబర్ 20:
నంద్యాల మండలంలోని చాబోలు గ్రామంలో 160వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొన్నారు ముందుగా గ్రామ వైసిపి నాయకులు స్వాగతం పలికారు గ్రామంలో ప్రతి గడపకు వెళ్లి లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరిస్తూ సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయంటూ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నంద్యాల శాసనసభ్యులు శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గంలో వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధిని కూడా ముందుకు తీసుకెళ్తూ ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క మాటను నెరవేరుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు ఒక్క చాబోలు గ్రామంలోని 4 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. తెలుగుదేశం నాయకులు సంక్షేమ అభివృద్ధిని ఓర్వలేక ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తున్నారని ఎన్ని కుప్ప గొంతులు వేసిన తెలుగుదేశం నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని వైఎస్సార్ ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయని వచ్చే ఎన్నికలలో అఖండ మెజార్టీతో గెలిపిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వరరెడ్డి, ఎంపీడీవో సుగుణ శ్రీ , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పురుషోత్తం రెడ్డి,సర్పంచ్ మౌనిక, ఎంపీటీసీ చెన్నయ్య,



ఉపసర్పంచ్ హుస్సేన్ భాషా,నగనందరెడ్డి,రాజగోపాల్ రెడ్డి,మదర్ సా,తిమోతి, బాల ఉసేని, పాలమాభు, విశాల్ రెడ్డి మధు గోపాల్ రెడ్డి వేణుగోపాల్ రెడ్డి, మహేష్, శివ నారాయణ ,మరియు వైసిపి కార్యకర్తలు సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# బాలరామునికి ప్రత్యేక పూజలు.

ఆంధ్ర ప్రగతి మహానంది, అక్టోబర్20:
రాయలసీమ ప్రాంతమైన ఆళ్లగడ్డ నుంచి శ్రీరాముని జన్మస్థలమైన అయోధ్యకు వెళ్తూ మహానంది కి చేరుకున్న బాలరాముని విగ్రహానికి మహానంది లో స్థానిక భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం ఆళ్లగడ్డ నుండి ప్రత్యేక వాహనంలో వెళ్తూ మార్గమధ్యలో బుక్కాపురం మీదుగా మహానంది క్షేత్రానికి వచ్చిన విగ్రహానికి ఆర్యవైశ్య సంగం మండల అధ్యక్షులు రమేష్ బాబు, శ్రీలక్ష్మి దంపతుల తో పాటు స్థానిక మహిళా భక్తులు స్వాగతం పలికారు. అనంతరం బాలరాముని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులు ఇచ్చారు.



# స్పందన వినతులకు పరిష్కారం చూపండి.

## -మండల స్థాయి స్పందనకు 117 దరఖాస్తులు.

## -జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్

ఆంధ్ర ప్రగతి వెలుగోడు, అక్టోబర్ 20:
జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన వినతులకు నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కార మార్గాలు చూపాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం వెలుగోడు మండల కేంద్రంలోని తాశీల్దార్ కార్యాలయ ఆవరణలో మండల స్థాయి జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులను జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య ఇతర జిల్లాధికారులు దరఖాస్తుదారుల నుండి అర్జీలు స్వీకరించారు.
ఈ కార్యక్రమంలో శ్రీశైలం శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి, మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, జెడ్పిటిసి అమీరున్ బీ, ఎంపీపీ లాలం రమేష్, కోఆప్షన్ జడ్పిటిసి సయ్యద్ సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ రెవెన్యూ విభాగానికి సంబంధించి 38 శాతం పెండింగ్ కేసులు ఉన్నాయని సంబంధిత విఆర్వోలు దృష్టి పెట్టి సీరియస్ గా తీసుకొని పరిష్కరించకపోతే కఠిన తీవ్ర చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి ముగింపు దశకు తీసుకురావాలన్నారు. రీ సర్వే ప్రక్రియపై చాలా గ్రామాల నుండి ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో విఆర్ఓలు అప్రమత్తంగా ఉండి సీరియస్ గా వ్యవహరించాలన్నారు. రీఓపెన్ అయిన కేసులను వెంటనే క్లియర్ చేయాలన్నారు. మండల స్థాయిలో వచ్చిన 117 ప్రజా ఫిర్యాదులపై సంబంధిత అధికారులు పూర్తిస్థాయి దృష్టి సారించి నిర్ణీత కాల వ్యవధిలో గా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.
జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత 5 నెలల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై అసంతృప్తి ఉన్నట్లు సర్వేలో వెల్లడైందని రెవెన్యూ సిబ్బంది, అధికారులు ప్రజలు సంతృప్తి చెందే స్థాయిలో ఫిర్యాదులను పరిష్కరించాలని వచ్చే నెల రోజుల్లో సమస్యలు అన్ని పూర్తిస్థాయిలో పరిష్కారం కావాలని ఆదేశించారు. వీఆర్వోలు సరిగా పని చేయకపోతే సస్పెండ్ చేసేందుకు కూడ వెనుకాడమని ఆయన స్పష్టం చేశారు. ప్రతిరోజు 100 ఎకరాల గ్రౌండ్ టూథింగ్ జరగాలన్నారు. ప్రతిరోజు సచివాలయాల్లో 3 నుండి 5 గంటల వరకు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసుకొని సమస్యల పరిష్కారంపై చర్యలు తీసుకోవాలన్నారు.
మండల స్థాయి స్పందనలో కొన్ని వినతులు
1) వెలుగోడు మండలానికి చెందిన వలి తన తండ్రి 2020 వ సంవత్సరంలో చనిపోయాడని... ఆయన పేరు మీద చేసిన భీమా డబ్బులు ఇంతవరకు రాలేదని..... జగనన్న భీమా డబ్బులు వచ్చేలా చేయమని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు.
2) వెలుగోడు మండలానికి చెందిన వికలాంగురాలైన శాంతకుమారి తనకు ఎలాంటి జీవనాధారం లేదని.. గతంలో ఇంటి స్థలానికి దరఖాస్తు చేసుకున్నా మంజూరు అవ్వలేదని... పేదరాలైన తనకు ఇంటి స్థలము మంజూరు చేయగలరని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు.
3) వెలుగోడు మండలం మోతుకూరు గ్రామానికి చెందిన నాగ



చందన తమ తల్లిదండ్రులు 2006 వ సంవత్సరంలో చనిపోయారని... వారు చనిపోయే ముందు ఆత్మకూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో సర్వే నంబర్ 668 లో 4 ఎకరాల భూమిని నా పేరు మీద రిజిస్టర్ వీలునామా ద్వారా రిజిస్టర్ చేశారని, అప్పటికి నేను మైనర్ అయినందున నా పేరు మీద లేదని.... నేను మేజర్ అయ్యాక పాస్ బుక్ ల కోసం దరఖాస్తు చేసుకోవడానికి వెళితే వేరే భక్తుల పేరు మీద నమోదు చేశారని... నా సమస్యను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు.

# రహదారి ప్రమాదాల నియంత్రణకు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టండి.

**-సంబంధిత శాఖల సమన్వయంతో కార్యాచరణ ప్రణాళిక రూపొందించండి. -జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 20:
జిల్లాలో రహదారి ప్రమాదాలను నివారించేందుకు పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో జిల్లా స్థాయి రహదారి భద్రతా కమిటీ సమీక్షా సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి, ఆర్టీఓ జి.వి. శివారెడ్డి, డిఎస్పీలు,మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, సంబంధిత అధికారులు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో గుర్తించిన 25 బ్లాక్ స్పాట్లలో పెండింగ్లో ఉన్న పనులను వచ్చే సమావేశం నాటికి పూర్తి చేయాలని మునిసిపల్, ఆర్ అండ్ బి, ఏపీఆర్డిసి అధికారులను ఆదేశించారు. ఆత్మకూరు ఎన్ హెచ్ 40 రహదారి విస్తరణ, ఎన్ హెచ్ 44 రోడ్డులోని టోల్ గేట్ నుండి డోన్ వరకు లైటింగ్, నిఘా కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జాతీయ రహదారుల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే బేతంచర్ల, ఆళ్లగడ్డ, డోన్ తదితర ప్రాంతాల్లో గుర్తించిన 34 బ్లాక్ స్పాట్ల ప్రమాదకరమైన మలుపుల్లో స్పీడ్ బ్రేకర్లు, ప్రధాన హెచ్చరిక బోర్డుల ఏర్పాటుకు ఆర్ అండ్ బి ప్రతిపాదనల మేరకు జాతీయ రహదారుల అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రహదారి ప్రమాదాల నియంత్రణకు సంబంధిత శాఖలను సమన్వయం చేసుకొని కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆర్టీవో శివారెడ్డిని కలెక్టర్ ఆదేశించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ ను పకడ్బందీగా అమలు చేయడంతో పాటు పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను కలెక్టర్ ఆదేశించారు.జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర రహదారుల్లో గుర్తించిన ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల అధికారులు, పోలీసు సంపద అధికారులందరూ జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి అవసరమైన ప్రదేశాల్లో నిఘా కెమెరాలు, గుర్తింపు సూచికలు స్ట్రాటజీ స్థాయిలో పెంచి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో గత రెండు సంవత్సరాలతో పోలిస్తే ఈ ఏడాది 30 శాతం



వరకు ప్రమాదాల బారిన పడిన మరణాల సంఖ్యను తగ్గించగలిగామన్నారు. పాఠశాలలు, కళాశాలలు, ఇతర విద్యాసంస్థల్లో విద్యార్థులకు ప్రమాదాల నివారణపై ప్రత్యేక సదస్సులు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన వెంటనే స్పందించి సమాచారం అందించి ఆదుకునే వారికి ప్రభుత్వం పరంగా రూ.5 వేలు పారితోషికం ఇచ్చే విషయంపై విస్తృత ప్రచారం కల్పించాలని ఎస్ పి సూచించారు.




# ఐఏఎస్ శ్రీలక్ష్మిపై పోలీసులకు రాజధాని రైతుల ఫిర్యాదు.

ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 20:
ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మిపై రాజధాని రైతులు తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. భూములిచ్చిన రైతులకు మే నెల మొదటివారంలో చెల్లించాల్సిన కౌలును దసరా వచ్చినా చెల్లించనందున చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు.నిధుల విడుదలకు జీవో జారీ అయినా రైతుల అకౌంట్లలో డబ్బులు వేయకపోవటాన్ని తప్పుబడుతూ సీఆర్పీసీ 166 ప్రకారం ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మిపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. మొత్తం 22,948 రైతులకు సుమారు రూ.183.17 కోట్లు చెల్లించాల్సి ఉందని ఫిర్యాదులో రాజధాని రైతులు వివరించారు.

# మత్తు పదార్థాల నియంత్రణను సీరియస్‌గా తీసుకోండి.

**-విద్యాసంస్థల్లోని కళాశాల విద్యార్థుల్లో**

**సంపూర్ణ అవగాహన కల్పించండి.**

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సమూన్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 20:
జిల్లాలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణను సీరియస్ గా తీసుకొని తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డితో కలిసి మత్తు పదార్థాల నియంత్రణపై జిల్లా కోఆర్డినేషన్ కమిటీ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకుంటూ చేపట్టాల్సిన అవగాహన కార్యక్రమాలపై పూర్తిస్థాయి దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి ఏర్పాటు చేసిన కమిటీలు అత్యంత చురుకుగా పని చేయాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ శాఖ, అటవీ శాఖ, విద్యాశాఖ, ఆరోగ్య శాఖలు మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టిన అంశాలపై పూర్తిస్థాయి దృష్టి సారించి నియంత్రణకు చేపట్టాల్సిన అంశాలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లోని కళాశాల విద్యార్థుల్లో మాదకద్రవ్యాల వినియోగంపై జరిగే అనర్థాల గురించి సంపూర్ణ అవగాహన



కల్పించాలని విద్యాసంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లోని వ్యవసాయ భూముల్లో అంతర్ పంటగా వేస్తున్న గంజాయి ఉత్పత్తులను అన్వేషించి సంబంధిత సమాచారాన్ని పోలీసులకు చేలవేయాలన్నారు. అలాగే అటవీ విస్తీర్ణంలోని దేవాలయాలు, దర్గాలు, కొండలు తదితర ప్రదేశాల్లో గంజాయి సాగు చేస్తున్న సమాచారాన్ని ఇవ్వాలని ఆదేశించారు

# అడిషనల్ జాయింట్ సెక్రటరీ పూజలు.



ఆంధ్ర ప్రగతి మహానంది, అక్టోబర్20:
మహానంది పుణ్యక్షేత్రంలో అడిషనల్ జాయింట్ సెక్రటరీ హనుమంతు రెడ్డి దంపతులు పూజలు నిర్వహించారు. శుక్రవారంనాడు మహానంది కి వచ్చిన వారికి ఆలయ ముఖమండపం వద్ద ఇఓ చంద్రశేఖర రెడ్డి, వేదపండితులు శాంతారాం బట్ లు స్వాగతం పలికారు. అనంతరం శ్రీకామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వర స్వామివార్ల కు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ఆనవాయితీ ప్రకారం యాగశాలలో వేదమంత్రోత్సరణ మధ్య పట్టువస్త్రాలు, ప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు.వారివెంట దేవస్థానం ఉద్యోగులు నాగభూషణం, మనోజ్, తదితరులు ఉన్నారు.

# నూతన సీ సీ రోడ్డును ప్రారంభించిన ఏపీ ఇరిగేషన్ సలహాదారు గంగుల ప్రభాకర్ రెడ్డి , ఎమ్మెల్యే గంగుల బ్రీజెంద్రా రెడ్డి.

ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ అక్టోబర్ 20:
మండల పరిధిలోని వీరారెడ్డిపల్లె గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటి పారుదల సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి మరియు ఆళ్లగడ్డ అసెంబ్లీ శాసనసభ్యులు గంగుల బ్రీజెంద్ర రెడ్డి ( నాని ) లు శుక్రవారం పర్యటించారు.గ్రామంలోని కేసి కాలువ పక్కనే ఉన్న దారి నుండి స్మశానానికి వెళ్ళడానికి గ్రామస్తులు ఇబ్బంది పడకుండా గ్రామ పంచాయితీ సర్పంచ్ మందాల రాధికా శివారెడ్డి ఎమ్మెల్యే గంగుల బ్రీజెంద్రా రెడ్డి సహకారంతో 350 మీటర్ల నాణ్యత గల సీసీ రోడ్డును 20 లక్షల రూపాయలతో నిర్మించారు. ఈ నూతన సీసీ రోడ్డును ఏపీ ఇరిగేషన్ సలహాదారు గంగుల ప్రభాకర్ రెడ్డి , ఎమ్మెల్యే గంగుల బ్రీజెంద్రా రెడ్డి లు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే నాని మరియు సర్పంచ్ మందాల రాధికా శివారెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమం అనంతరం గ్రామ పంచాయతీ సర్పంచ్ మందాల రాధిక శివారెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో అధికారులు మరియు వైద్యులు ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎమ్మెల్యే గంగుల నాని ప్రారంభించారు. ప్రజల మంచి కోరే ప్రభుత్వం ఏదైనా ఉందంటే కేవలం జగనన్న ప్రభుత్వమేనని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వీరారెడ్డి పల్లె ఉపసర్పంచ్ వినోద్ రెడ్డి , మండల అధ్యక్షులు ఇందూరి ప్రతాపరెడ్డి , జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ నాయక్ దిల్షాద్ ముజాఫర్ హుస్సేన్ , జిల్లా ఉపాధ్యక్షులు బసాపురం అబ్దుల్ సలాం సర్పంచులు దూదేకుల హుస్సేన్ బి గురప్ప , మేర్వ చిన్న నరసింహా రెడ్డి , కందుల మల్లీశ్వరి ప్రసాద్ రెడ్డి , సుభాన్ ఆలీ , స్టేట్ అకాడమీ హిస్టరీ డైరెక్టర్ దేగలనూర్ హాఫీజ్ , ఓంకారేశ్వర దేవస్థాన చైర్మన్ దాదిరెడ్డి తిమ్మరాయుడు , శిరివెళ్ల ఉపసర్పంచ్ ఇంతియాజ్ వైకాపా నాయకులు సుబ్బ సత్యనారాయణ , కైప రఘునాథరెడ్డి , హుస్సేన్ రెడ్డి






, నరసింహా రెడ్డి , దొర్నిపాటి రఫీ , ఇజాజ్ , బసాపురం రియాజ్ గంగుల అభిమానులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నంద్యాలలో దారుణం...


## - కన్న కొడుకుని చంపిన తండ్రి.


ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 20:
నంద్యాల జిల్లా కేంద్రంలోని ప్రియాంక నగర్‌లో దారుణ ఘటన జరిగింది. ఓ ప్రైవేట్ కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తున్న రమేష్ అనే వ్యక్తి మద్యం మత్తులో కన్న కొడుకునే కిరాతకంగా హత్య చేశాడు.రమేష్‌కు భార్య లక్ష్మి అనారోగ్యంతో నాలుగు నెలల క్రితం చనిపోయింది. కొడుకు రోహిత్ ఆర్‌జీఎం కాలేజీలో ఇంజినీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. భార్య మరణంతో డిప్రెషన్‌కు గురైన రమేష్ మద్యానికి బానిసయ్యాడు. క్రమంగా ఆయన మానసిక ఆరోగ్య పరిస్థితి కూడా దెబ్బతింది.
తండ్రి చేష్టలతో విసిగిపోయిన రోహిత్ తరుచూ ఆయనతో గొడపపడుతుండేవాడు. ఈ క్రమంలో తాజాగా జరిగిన గొడవలో రమేష్ విచక్షణ మరిచి కన్నకొడుకునే పొట్టన పెట్టుకున్నాడు. రోహిత్ ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని అతని ఇంటికి వెళ్లిన స్నేహితులు అక్కడి పరిస్థితి చూసి షాకయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడికి చేరుకుని సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. రోహిత్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రమేష్ మానసిక పరిస్థితి బాగోలేకపోవడంతో ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు నంద్యాల టూటౌన్ సీఐ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.



# సుప్రీం కోర్టులో చంద్రబాబు కు స్వల్ప ఊరట.

ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ అక్టోబర్ 20:
టిడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబు వేసిన పిటిషన్‌పై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది.ఫైబర్‌నెట్ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం నాడు విచారణ జరిపింది. చంద్రబాబు తరఫు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు విన్న తర్వాత విచారణ నవంబర్-08కు వాయిదా వేస్తున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది. అయితే చంద్రబాబు న్యాయవాదుల విజ్ఞప్తితో నవంబర్-9వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. అప్పటివరకు పీటీ వారెంట్‌పై యథాతథ స్థితి కొనసాగించాలని సుప్రీం పేర్కొంది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసుపై తీర్పు వెల్లడించిన తర్వాత ఫైబర్ నెట్ కేసు అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటామని ధర్మాసనం స్పష్టం చేసింది.
అయితే.. అప్పటి వరకూ ఈ కేసులో చంద్రబాబును అరెస్ట్ చేయబోమని ప్రభుత్వం తరఫు లాయర్ కోర్టుకు తెలిపారు. మరోవైపు ఈ కేసులో విచారించేందుకు తమకు అనుమతి ఇవ్వాలని సీఐడీ తరఫు లాయర్ కోర్టులో వాదించారు. చంద్రబాబును అరెస్ట్ చేయడానికి మాత్రం వీల్లేదని సీఐడీ, ఏపీ పోలీసులను సుప్రీంకోర్టు ఆదేశించింది. కాగా సుప్రీం నిర్ణయంతో చంద్రబాబుకు స్వల్ప ఊరట దక్కినట్లయ్యింది. సుప్రీంకోర్టు జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా ఎం. త్రివేదితో కూడిన ధర్మాసనం ముందు విచారణ జరిగింది.
కాగా.. అవినీతి నిరోధక చట్టం సెక్షన్ 17 ఏ ప్రకారం కేసులో గవర్నర్ అనుమతి లేకుండా చంద్రబాబును అరెస్టు చేయరాదని ఆయన తరపు సీనియర్ న్యాయవాదులు హరీష్ సాల్వే, సిద్ధార్థ లూథ్రా పేర్కొన్న దృష్ట్యా.. ఫైబర్ నెట్ కేసులో కూడా ఇదే వర్తిస్తుందని న్యాయనిపుణులు భావిస్తున్నారు. అయితే.. నవంబర్-08న సుప్రీంకోర్టు ఎలాంటి తీర్పు ఇస్తుందో వేచి చూడాల్సిందే మరి.





# ఆరబోతలో తగ్గేదేలే ఈషా

తరచుగా ఇన్ స్టాలో వేడిని పెంచుతూనే ఉంటుంది. ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో కార్సెట్ కో-ఆర్డ్ సెట్ లుక్ లో మతి చెడే ఫోటోషూట్ ని షేర్ చేసింది. బాలీవుడ్ బోల్డ్ నటి ఈషా గుప్తా పరిచయం అవసరం లేదు. ఈషా గుప్తా తన బోల్డ్ లుక్స్‌తో ఎప్పుడూ సోషల్ మీడియాలో బజ్ క్రియేట్ చేయడంలో విఫలం కాలేదు. తన ఫ్యాషన్ సెన్స్ హీట్ పెంచే వేషధారణ ఎప్పుడూ యువతరంలో హాట్ టాపిక్. ఈషా తరచుగా ఇన్ స్టాలో వేడిని పెంచుతూనే ఉంటుంది. ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో కార్సెట్ కో-ఆర్డ్ సెట్ లుక్ లో మతి చెడే ఫోటోషూట్ ని షేర్ చేసింది. ఈషా హాట్ లుక్ ఇంటర్నెట్‌లో సునామీ సృష్టించింది. ఇది అభిమానులను విస్మయానికి గురి చేసింది. మీరు నిజమైన అందానికి సింబల్ అని ఒకరు వ్యాఖ్యానించగా, మరొకరు "మీరు చాలా అందంగా ఉన్నారు" అని వ్యాఖ్యానించారు. అద్భుతమైన సౌందర్యరాశి అని మరొకరు పొగిడేసారు. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. ఈషా గుప్తా చివరిగా ప్రకాష్ ఝా 'ఆశ్రమ్ 3'లో కనిపించింది, ఇందులో బాబీ డియోల్ కూడా ప్రధాన పాత్రలో నటించారు. ఆశ్రమం 3లో ఇమేజ్ బిల్డర్ సోనియా పాత్రను ఈషా పోషించింది. ప్రకాష్ సర్ నన్ను సోనియా పాత్రలో నటించే అవకాశం కల్పించినందుకు చాలా ఆనందంగా ఉంది.. అని ఈషా అన్నారు. ఇషా గుప్తా ప్రస్థానం: ఈషా గుప్తా బాలీవుడ్ నటి కం మోడల్. ఆమె ఫెమినా మిస్ ఇండియా ఇంటర్నేషనల్ 2007 కిరీటాన్ని గెలుచుకుంది. మిస్ ఇంటర్నేషనల్ 2007లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది. క్రైమ్ థ్రిల్లర్ జన్నత్ 2 (2012)తో తన నటనా రంగ ప్రవేశం చేసింది. ఉత్తమ మహిళా డెబ్యూ నామినేషన్‌గా ఫిల్మ్‌ఫేర్ అవార్డును అందుకుంది. గుప్తా 2007లో ఫెమినా మిస్ ఇండియా పోటీలో ప్రవేశించింది. పోటీలో మూడవ స్థానంలో నిలిచింది. అటుపై మిస్ ఇండియా ఇంటర్నేషనల్ టైటిల్‌ను గెలుచుకుంది. తరువాత మిస్ ఇంటర్నేషనల్ పోటీలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది. ఈషా గుప్తా పొలిటికల్ డ్రామా 'చక్రవ్యూహ్ '(2012)లో ఆమె పాత్రకు ప్రశంసలు అందుకుంది,.అయితే కామెడీ చిత్రం హంషాకల్స్ (2014)లో ఈషాజీ నటన ప్రతికూల సమీక్షలను అందుకుంది. హారర్ థ్రిల్లర్ రాజ్ 3%ణ% (2013), క్రైమ్ డ్రామా రుస్తోమ్ (2016), యాక్షన్-అడ్వెంచర్ బాద్‌షాహో (2017) లాంటి అత్యధిక వసూళ్లు రాబట్టిన సినిమాల్లోను నటించింది

# అత్యాశకి వెళ్లను అంటోన్న బాస్ పార్టీ బ్యూటీ

మనిషి ఆశాజీవి అంటారు... రూపాయి ఉంటే ఇంకో రూపాయి కావాలి అనుకోవడం... కోటి ఉంటే ఇంకో కోటి కావాలి అనుకోవడం అనేది మానవ నైజం మనిషి ఆశాజీవి అంటారు... రూపాయి ఉంటే ఇంకో రూపాయి కావాలి అనుకోవడం... కోటి ఉంటే ఇంకో కోటి కావాలి అనుకోవడం అనేది మానవ నైజం. సినిమాల్లో కమెడియన్ గా చేసే వారు హీరోగా చేయాలి అనుకోవడం... క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా చేసే నటి హీరోయిన్ అవ్వాలి అనుకోవడం చాలా కామన్ విషయం. కానీ నేను మాత్రం ఆశాజీవినే కానీ అత్యాశ జీవిని కాదు అన్నట్లుగా వ్యాఖ్యలు చేస్తోంది హాట్ బ్యూటీ ఊర్వశి రౌతేలా. ఈ అమ్మడు ప్రస్తుతం ఐటం సాంగ్స్ తో ఫుల్ బిజీగా ఉంది. ఈ మధ్య కాలంలో హిందీతో పాటు సౌత్ లో కూడా స్టార్ హీరోల సినిమాల్లో ఐటం సాంగ్ అనగానే ఎక్కువ శాతం ఈమె పేరే వినిపిస్తోంది. ఈ మధ్య కాలంలో తెలుగు లో వాల్తేరు వీరయ్య, ఏజెంట్, బ్రో మరియు స్కంద సినిమాల్లో తన ఐటం సాంగ్ తో సినిమాలో మాస్ ఎలిమెంట్స్ పెంచి ప్రేక్షకుల్లో ఉత్సాహంను నింపిన విషయం తెల్సిందే. తాజాగా ఈ అమ్మడు ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తన కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఈ మధ్య కాలంలో ఐటం సాంగ్స్ చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకోవడం తో కొందరు హీరోయిన్ గా తమ సినిమాల్లో నటించాల్సిందిగా కోరుతూ నా వద్దకు వస్తున్నారు. ఇప్పటి వరకు నేను హీరోయిన్ గా నటించేందుకు ఏ ఒక్కరికి కూడా ఓకే చెప్పలేదు. నాకు హీరోయిన్ గా నటించే ఆసక్తి లేదు. ప్రస్తుతం ఐటం సాంగ్స్ ను స్టార్ హీరోల సినిమా ల్లో చేస్తున్నాను. అదే హీరోయిన్ గా అయితే పెద్దగా ఫేమ్ లేని హీరోతో, చిన్న బ్యానర్ లో పెద్దగా గుర్తింపు లేని దర్శకుడితో వర్క్ చేయాల్సి ఉంటుంది. ఆ సినిమా లు ఎంత వరకు వర్కౌట్ అవుతాయో.. హీరోయిన్ గా ఎంత వరకు విజయాన్ని సొంతం చేసుకుని మరిన్ని ఆఫర్లు వస్తాయో తెలియదు. అందుకే హీరోయిన్ ఆఫర్లపై ఆసక్తి లేదు అంది. ఊర్వశి రౌతేలా చాలా మెచ్యూర్డ్ గా ఆలోచించినట్లుగా అనిపిస్తోంది అంటూ చాలా మంది సినీ విశ్లేషకులు మరియు ఆమె ఫాలోవర్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నిజానికి హీరోయిన్ గా సినిమాలు చేయాలని అందరికీ ఉంటుంది. ఊర్వశి కి కూడా ఉండే ఉంటుంది. అయితే స్టార్ హీరోల సినిమాల్లో, పెద్ద బ్యానర్ లో అవకాశాలు వస్తే అప్పుడు తప్పకుండా ఓకే చెప్పే అవకాశం ఉంది... కాని చిన్న ప్రాజెక్ట్ ల్లో చేయాలని మాత్రం ఆమెకు లేదు. ఇది మంచి కెరీర్ ప్లానింగ్ అంటూ పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.





**ఈ గ్లామర్ బాంబ్ ఇంటర్నెట్ ను షేక్ చేసేస్తోంది!**

ఆమె సూపర్? హాట్ షో మతులు పోగొడుతోంది. పింక్ కలర్ డ్రెస్?లో టాప్ అండ్ బాటమ్ కవర్? చేస్తూ నడుము అందాలను చూపించింది. జుట్టు విరబూసుకుని ఆకట్టుకునేలా స్మైలింగ్ పోజు ఇచ్చింది. దక్ష నగర్కర్.. తెలుగులో హుషారు అనే యూత్‌ఫుల్ చిత్రంతో ఎంట్రీ ఇచ్చి అదరగొట్టింది. ఆ మూవీలో తన యాక్టింగ్? పాటు అదిరిపోయే అందంతో కుర్రకారు హృదయాలను దోచేసింది. అయితే అందంలో ఎవ్వరికీ ఏమాత్రం తీసిపోని ఈ ముద్దుగుమ్మకు ఆఫర్స్ మాత్రం అంతగా రావట్లేదు. ఈ విషయాన్ని కాస్త పక్కపెడితే.. సోషల్ మీడియాలో ఫుల్?గా యాక్టివ్‌గా ఉండే దక్షకు సంబంధించిన కొన్ని లేటెస్ట్ పిక్స్ కుర్రాళ్లకు కునుకులేకుండా చేస్తున్నాయి. ఈ ముద్దుగుమ్మ.. హుషారు చిత్రం తర్వాత పలు చిత్రాలు చేసింది. రెండో సినిమాను ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన జాంబీ రెడ్డిలో హీరోయిన్?గా నటించింది. అక్కినేని నాగార్జున, నాగ చైతన్య కలిసి బంగార్రాజు చిత్రంలోనూ స్పెషల్ సాంగ్?లో చిందులేసి మెప్పించింది. అనంతరం రీసెంట్?గా మాస్ మహారాజా రవితేజ హీరోగా నటించిన రావణాసుర చిత్రంలో హీరోయిన్?గా నటించింది అయితే ఈ బ్యూటీకి ప్రస్తుతం సినిమా ఆఫర్స్ అంతగా రావట్లేదు. కానీ సోషల్ మీడియాలో మాత్రం ఈ అమ్మడకు మంచి డిమాండ్ ఉంది. ఎందుకంటే హాట్ హాట్ ఫొటోలతో నెటిజన్స్?ను కవ్విస్తోంది. అందాల ఆరబోతకు అస్సలు ఏమాత్రం మొహమాటం పడదు. కుర్రకారును రెచ్చగొట్టే విధంగా ఉంటాయి. తాజాగా ఈ భామ కొత్త పిక్స్?ను షేర్ చేసింది. అవి కూడా కుర్రాళ్లకు నిద్రలేకుండా చేస్తున్నాయి. ఆమె సూపర్? హాట్? షో మతులు పోగొడుతోంది. పింక్ కలర్ డ్రెస్?లో టాప్ అండ్ బాటమ్ కవర్? చేస్తూ నడుము అందాలను చూపించింది. జుట్టు విరబూసుకుని ఆకట్టుకునేలా స్మైలింగ్ పోజు ఇచ్చింది. మరో ఫొటోలో ఓ కుర్చీలో మోకాళ్ల మీద కూర్చొని జేబులో చేయి పెట్టుకుని.. సైడ్ యాంగిల్?లో చూస్తూ కిల్లింగ్ పోజు ఇచ్చింది. ఇందులో ఆమె జీన్స్ అండ్? వైట్ కలర్ టాప్?లో ఎద అందాలను హైలైట్ చేస్తూ కనిపించింది. మరో ఫొటోలో చెవులో పువ్వు పెట్టుకుని మాయ చేసే నవ్వుతో మెస్మరైజ్ చేసింది. ఇవన్నీ చూసిన కుర్రాళ్లు ఆగలేక.. కొంటె కామెంట్లు చేస్తూ హొరెత్తిస్తున్నారుద

# ఇండియన్స్ స్టోరీలో అంతా ఆమెరికన్నే!

'ఇది భారతీయ కథ అయినప్పటికీ ఈసినిమా కోసం పనిచేస్తుంది అంతా అమెరికన్సే. వారితో కలిసి పనిచేయడం చాలా ఆనందంగా ఉంది బాలీవుడ్ నటి కుర్తి కీర్తి కుల్హారి గురించి పరిచయం అవసరం లేదు. 'హ్యూమన్'.. 'ఫోర్ మోర్ షాట్స్ ప్లీస్'.. 'క్రిమినల్ జస్టిస్'..'పింక్' లాంటి చిత్రాలతో ప్రేక్షకులకు దగ్గరైన నటి కీర్తి. పలు హిందీ సిరిస్ ల్లోనూ అమ్మడు నటించి ప్రత్యేకతను చాటుకుంది. ప్రస్తుతం 'సచ్ ఈజ్ లైఫ్' అనే చిత్రంతో అంతర్జాతీయ స్థాయిలో ఫేమస్ అవ్వడానికి ప్రయత్నిస్తుంది. అమెరికా నుంచి వలస వచ్చిన భారతీయ మున్షీ కుటుంబం జీవిత కథ ఆధారంగా దీన్ని తెరెక్కిస్తున్నారు. సెన్ మస్క్యులర్ డిస్ట్రోఫీ అనే వ్యాధితో బాధపడుతోన్న మూడేళ్ల కుమారుడికి మంచి జీవితాన్ని అందించాలన్న ఒక జంట చుట్టూ తిరిగే కతనంతో హర్ష్ మహదేశ్వర్ తెరకెక్కిస్తున్నారు. రెడ్ బైసల్ ప్రొడక్షన్స్ పతాకంపై రొమిలా సరాఫ్ భట్-రాహుల్ భట్ నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా కీర్తి కుల్హారి సినిమా గురించి ఆసక్తికర విషయాలు పంచుకుంది. 'ఇది భారతీయ కథ అయినప్పటికీ ఈసినిమా కోసం పనిచేస్తుంది అంతా అమెరికన్సే. వారితో కలిసి పనిచేయడం చాలా ఆనందంగా ఉంది. ఓ మంచి కథలో నటిస్తున్నాను. ఇలాంటి పాత్రలు చాలా అరుదుగా వస్తాయి. వాస్తవ జీవితంలో చోటు చేసుకున్న సంఘటనలు ఎమోషనల్ కనెక్షన్ బాగుంటుంది. అలాంటి ఎమోషన్ ఇందులో కావాల్సినంత ఉంది' అన్నారు. ఈ సినిమా వచ్చే ఏడాది ఏప్రిల్ లో సెట్స్ కి వెళ్లనుంది.'కశ్మీర్..డిల్లీ.. న్యూ ఓర్లిన్స్..న్యూయార్క్ లో షూటింగ్ నిర్వహించడానికి ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం ఆమెరికాలో ఉన్న కీర్తి కుల్హారి పాత్ర కోసం సన్నధం అవుతుంది. డైసీ పాత్రలో కనిపించనున్న కీర్తి..డైసీని కలిసేందుకు ప్రయత్నాలు చేస్తుంది. 'మొదటిసారి నిజ జీవితంలో నటిస్తున్నాను. ఇప్పుడా కుటుంబం అల్బానీలో ఉంది. డైసీని.. తన కుమారుడు సచిన్ మున్షీని కవలనున్నాం' అని తెలిపింది. 'రాకెట్ బాయ్స్' సిరీస్ లో నటించిన జిమ్ సర్బ్ ఇందులో కీలక పాత్ర పోషిస్తున్నాడు. 'రాకెట్ బోయ్స్' లో జిమ్ నటనకు గానూ ప్రఖ్యాత ఇంటర్నేషనల్ ఎమ్మి అవార్డుల్లో ఉత్తమ నటుడి గా అవార్డు అందుకున్నాడు.

